Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు

- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com

9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 32, పేజీలు (Pages) :4    ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)    గురువారం, 25-07-2024

9440662699  rajadhanivartalu  X rajadhaniv  www.rajadhanivartalu.com  Postal Regd No: GTR/84/2019-21  RNI: APTEL/2019/77985  స్థాపితం:2015

# కేంద్ర బడ్జెట్‌లో ఆపన్న హస్తం - ఏపీ హ్యాపీ...

- మోదీ ప్రభుత్వం మిత్రధర్మాన్ని చాటుకుంది. కేంద్రంలో ప్రభుత్వ మనుగడకు టీడీపీ-జనసేన మద్దతే కీలకం కావడంతో..
- పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు
- కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్స్ అభివృద్ధి
- విశాఖ ఉక్కుకు రూ.620 కోట్లు
- తూర్పు తీరాన్ని కలుపుతూ 'పూర్వోదయ్'
- రాష్ట్రంలోని పలు కేంద్ర సంస్థలకూ నిధులు
- కేంద్ర పన్నుల్లో వాటా 50,474 కోట్లు
- కేంద్ర బడ్జెట్‌లో నిర్మలమ్మ ప్రకటన
- ఐదేళ్లుగా కేంద్ర బడ్జెట్‌లో 'ఆంధ్రప్రదేశ్' అన్న మాటే గట్టిగా వినిపించలేదు! నాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్ సర్కారూ పట్టించుకోలేదు. ఇప్పుడు... ఇన్నాళ్లకు, ఇన్నేళ్లకు తొలిసారిగా కేంద్ర బడ్జెట్‌లో 'ఆంధ్రప్రదేశ్' మాట పలుమార్లు మార్మోగింది. ఎప్పుడో అటకెక్కించిన 'రాష్ట్ర పునర్విభజన చట్టం'... రాష్ట్ర విభజన జరిగిన పదేళ్లకు మళ్లీ లోక్‌సభలో తెరపైకి వచ్చింది. నవ్యాంధ్రకు రెండు కళ్లలాంటి రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి ఆర్థిక అభయం లభించింది. విభజన చట్టంలో ప్రస్తావించినట్లుగా... వెనుకబడిన జిల్లాలకు ఆపన్న హస్తం అందిస్తామని కేంద్రం ప్రకటించింది. పారిశ్రామిక అభివృద్ధికీ చేదోడుగా నిలుస్తామని తెలిపింది. మొత్తంగా చూస్తే... ఐదేళ్లలో తొలిసారిగా కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు ఆనందాన్ని పంచింది.

**రాజధాని వార్తలు, అమరావతి:** మోదీ ప్రభుత్వం మిత్రధర్మాన్ని చాటుకుంది. కేంద్రంలో ప్రభుత్వ మనుగడకు టీడీపీ-జనసేన మద్దతే కీలకం కావడంతో.. తాజా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రంపై వరాల జల్లు కురిపించింది. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, పారిశ్రామికాభివృద్ధి, వెనుకబడిన ప్రాంతా ల అభివృద్ధికి ఇబ్బడిముబ్బడిగా సాయం అందిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రకటించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే కర్తవ్యంలో భాగంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రధానంగా రాష్ట్రానికి రాజధాని ఉండాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు. అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. వివిధ అభివృద్ధి ఏజెన్సీల ద్వారా ఈ ఏడాదే ఈ నిధులు అందిస్తామని చెప్పారు. రానున్న సంవత్సరాల్లో అదనపు నిధులు కూడా సమకూరుస్తామన్నారు.

**కేంద్ర సంస్థలకు నిధులు**

రాష్ట్రంలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ), గిరిజన విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ(ఐఐపీఈ), సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్-రీసెర్చ్ (సమీర్), ఇండియన్ స్ట్రాటెజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్(ఐఎస్‌పీఆర్ఎల్), విశాఖ పోర్టు ట్రస్టు, విశాఖ ఉక్కు కర్మాగారం, హిందూస్థాన్ షిప్ యార్డ్ తదితర కేంద్ర సంస్థలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో భాగంగా గుర్తించాలని నిర్ణయించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.620 కోట్లు, విశాఖ పోర్టు ట్రస్టుకు రూ.150 కోట్లు, పెట్రోలియం ఎనర్జీ సంస్థకు రూ.168 కోట్లు కేటాయించారు. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్షా యోజన కింద



దేశంలోని అన్ని ఎయిమ్స్‌లకూ కలిపి రూ.2,200 కోట్లు కేటాయించారు. ఇందులో నుంచి మంగళగిరి ఎయిమ్స్‌కు కూడా నిధులు అందుతాయి.

**రాష్ట్రానికి పన్నులు, సుంకాల వాటా ఇదీ**

2024-25 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర పన్నులు, సుంకాల్లో రూ.50,474.64 కోట్ల వాటా లభిస్తుందని బడ్జెట్‌లో పేర్కొన్నారు. మొత్తం పన్నులు, సుంకాల్లో ఏపీ వాటా 4.047%. కార్పొరేషన్ ట్యాక్స్ రూపేణా రూ.15,156.51 కోట్లు, ఆదాయ పన్ను- రూ.17,455.93 కోట్లు, కేంద్ర జీఎస్టీ- రూ.15,079.39 కోట్లు, కస్టమ్స్- రూ.2,228.46 కోట్లు, ఎక్సైజ్-రూ.469.73 కోట్లు, సర్వీస్ ట్యాక్స్-రూ.1.66 కోట్లు, ఇతర పన్నులు, సుంకాల రూపేణా రూ.82.96 కోట్లు లభిస్తాయి.

**మరిన్ని వరాలు**

వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా అభివృద్ధికీ విభజన చట్టం ప్రకారం గ్రాంట్లు మంజూరు చేస్తాం. పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడానికి విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని కొప్పర్తి నోడ్, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లోని ఓర్వకల్లు నోడ్‌లో నీరు, విద్యుత్, రైల్వే వంటి మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తాం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూలధన పెట్టుబడుల కోసం ఈ ఏడాది అదనపు కేటాయింపులు చేస్తాం.

తూర్పున ఉన్న రాష్ట్రాలు బలమైన సంస్కృతీ సంప్రదాయాలు కలిగి ఉన్నాయి. బిహార్, ఆంధ్రప్రదేశ్, జారచండ్, పశ్చిమ బెంగాల్, ఒడిసాలను కలుపుతూ తూర్పు ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికి 'పూర్వోదయ' ప్రణాళిక రూపొందిస్తాం.

**పోలవరానికి వరం**

"ఆంధ్రప్రదేశ్‌కు, ఆ రాష్ట్ర రైతులకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు ఆర్థిక సాయం అందించడానికి.. త్వరగా పూర్తిచేయడానికి కేంద్రం కట్టుబడి ఉంది. ఈ ప్రాజెక్టు దేశ ఆహార భద్రతను పెంచుతుంది" అని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అలాగే... వనరుల కొరత రాకుండా వివిధ రాష్ట్రాలకు రూ.లక్షన్నర కోట్ల మేర దీర్ఘకాలిక వడ్డీ లేని రుణాలను కల్పిస్తామని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. రాష్ట్రానికి విదేశీ రుణ సాయం లభిస్తున్న 'ఆంధ్రప్రదేశ్ రోడ్లు-వంతెనల నిర్మాణ ప్రాజెక్టు', గ్రామీణ రహదారుల ప్రాజెక్టు (రూ.150 కోట్లు), నీటిపారుదల, జీవనోపాధి మెరుగుదల ప్రాజెక్టు రెండోదశ (రూ.300 కోట్లు), అభ్యాస్ పరివర్తన్ ప్రాజెక్టు (రూ.300 కోట్లు) గురించి కూడా నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రస్తావించారు.

RAJADHANIVARTALU.COM

9440662699

## గ్రామాల అభివృద్ధిలో స్వచ్ఛంద భాగస్వామ్యాన్ని స్వాగతిస్తాము

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ తో కరూర్ వైశ్య బ్యాంక్ ఎమ్.డి. ,సిఈఓ బి.రమేష్ బాబు భేటీ**

**రాజధాని వార్తలు, అమరావతి:** గ్రామాల అభివృద్ధిలో ప్రముఖ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, ప్రవాస భారతీయుల స్వచ్ఛంద భాగస్వామ్యాన్ని స్వాగతిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. వారు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానికులకూ బాధ్యత కల్పించే అంశంపైన ఆలోచన చేస్తున్నామన్నారు. మంగళవారం సాయంత్రం కరూర్ వైశ్య బ్యాంక్ ఎమ్.డి. ,సిఈఓ బి.రమేష్ బాబు భేటీ అయ్యారు. కరూర్ వైశ్య బ్యాంక్ తరఫున రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ప్రస్తుతం తమిళనాడులోని కరూర్ జిల్లా మనవాడి అనే గ్రామంలో తాము చేస్తున్న




కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. జల వనరుల సంరక్షణ, పచ్చదనం పెంపు, గ్రామీణులకు పాడి పరిశ్రమలో చేయూత, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు, సోలార్ విద్యుత్ ద్వారా ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు లాంటివి అక్కడ చేపట్టమనీ, ఇక్కడ కూడా అలాంటివి చేపట్టగలమనీ తెలిపారు.

పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను అందించాలని, గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చేవారికి తప్పకుండా సహకారం ఇస్తామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. ఈ సమావేశంలో కరూర్ వైశ్య బ్యాంక్ ప్రతినిధులు ఎన్.మురళీకృష్ణ, కె.వి.ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు.

BUY / SELL AP CAPITAL AMARAVATI LAND POOLING PLOTS - 9440662699


## విశాఖ అండర్ గ్రౌండ్ డ్రైనేజి మొదటి దశ పనులు సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలి.

**యూజీడీ పనుల పురోగతిపై మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష.**

**ఈనెల 26 న మరోసారి సమావేశం కావాలని నిర్ణయం.**

అమరావతి: విశాఖపట్నంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులపై అధికారులు,కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమావేశమయ్యారు..విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో జరిగిన సమావేశానికి జీవీఎంసీ అధికారులతో పాటు యూజీడీ పనులు చేస్తున్న టాటా ప్రాజెక్ట్స్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు..విశాఖపట్నంలోని పెందుర్తి,గాజువాక,మల్కాపురం ప్రాంతాల్లో రెండు ప్యాకేజిలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను చేపట్టారు...ఈ రెండు ప్యాకేజిల పనులను టాటా ప్రాజెక్ట్స్ సంస్థ దక్కించుకుంది..రెండు ప్యాకేజిల ద్వారా మురుగునీరు పారుదల కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణంతో పాటు రీసైక్లింగ్ వాటర్ ను హెచ్ పీసీఎల్,ఆర్ ఐ ఎన్ ఎల్ కు సరఫరా చేసేలా కాంట్రాక్ట్ సంస్థ ఒప్పందం చేసుకుంది.మొదటి ప్యాకేజిలో భాగంగా పెందుర్తి ప్రాంతంలో 226 కిలోమీటర్ల యూజీడీ పనులను 412 కోట్లతో చేపట్టింది..మొదటి ప్యాకేజిలో 46 ఎంఎల్ డీ నీటిని రెండు సంస్థలకు సరఫరా చేయాల్సి ఉంది...ఇక రెండో ప్యాకేజిలో భాగంగా గాజువాక,మల్కాపురం ప్రాంతాల్లో 429 కిమీ మేర యూజీడీ పనులను 530 కోట్లతో చేపట్టారు..రెండు ప్యాకేజిలకు సంబంధించిన పనులపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు...కాంట్రాక్ట్ సంస్థ టాటా ప్రాజెక్ట్స్ కు పెండింగ్ ఉన్న బిల్లులను త్వరితగతిన క్లియర్ చేయాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.మొదటి ప్యాకేజి పనులను సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలని టాటా ప్రాజెక్ట్స్ ప్రతినిధులను ఆదేశించారు...ఈనెల 26 వ తేదీన మరోసారి ఉన్నతాధికారులతో ఈ అంశంపై చర్చించాలని మంత్రి నారాయణ నిర్ణయించారు...వచ్చే వారంలో విశాఖపట్నంలో పర్యటించి ప్రాజెక్ట్ పనులను స్వయంగా పరిశీలించాలని మంత్రి నారాయణ నిర్ణయించారు.

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహనిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి...




**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి 15వేల కోట్ల రూ.ల ఆర్థిక సహాయం అందించడం సంతోషదాయకం.

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అధిక నిధులు కేటాయించడం సుభ పరిణామం.

పోలవరం ప్రాజెక్టు 2019 నాటికి 72 శాతం పూర్తి చేస్తే ఆతర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరాన్ని పూర్తి చేయకుండా నాశనం చేసింది.

రాయలసీమ,ప్రకాశం,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజికి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించడం ఆనందదాయకం.

విశాఖ-చెన్నై పారిశ్రామిక నడవా,చెన్నై-బెంగుళూర్ పారిశ్రామిక నడవాలకు బడ్జెట్లో ప్రత్యేక ప్రాధన్యతను ఇవ్వడం సంతోషకరం.

కొప్పర్తి,ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించారు.

నీరు,విద్యుత్,రైల్వే,రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేక నిదులు కేటాయించారు.
విభజన చట్టంలో ఉన్న హామీల అమలుకు నిధులు కేటాయించారు.
పూర్వదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్రాజెక్టు మంజూరు.
గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరిట నాటకమాడి అమరావతి రాజధానిని నాశనం చేసింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి గురించి ఎలాంటి ఆలోచన చేశారో అదే రీతిలో రూపకల్పనకు కేంద్రం 15వేల కోట్ల రూ.లు ఇవ్వడం హర్షనీయం.

## పోలవరం, అమరావతికి మంచి రోజులు..

వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత..
బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామం..
-రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో పోలవరం, అమరావతికి మంచి రోజులు వచ్చాయని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామమని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు.


రాష్ట్ర రైతాంగం కలల ప్రాజెక్టు పోలవరానికి ఆర్థిక తోడ్పాటు, నవ్యాంధ్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయించడం, వెనుకబడిన ప్రాంతాలకు - రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించడం పట్ల %చీణూ% ప్రభుత్వానికి, ప్రధాని మోదీ గారికి అచ్చెన్నాయుడు గారు ధన్యవాదాలు తెలియజేశారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన, ప్రజల సమస్యల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ఈ కేటాయింపులు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయని మంత్రి అచ్చెన్నాయుడు గారు ధీమా వ్యక్తం చేశారు.
కేంద్ర బడ్జెట్లో ఈ ఏడాది వ్యవసాయానికి రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. ఉత్పాదకత పెంపుపై దృష్టి సారించడం, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహంతో పప్పుధాన్యాలు మరియు నూనెగింజల కోసం మిషన్ల ఏర్పాటు.. ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు కూరగాయల ఉత్పత్తి కోసం భారీ స్థాయిలో క్లస్టర్‌లను వినియోగ కేంద్రాల దగ్గరలో అభివృద్ధి చేసేందుకు కృషి..
కూరగాయల సాగులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు, ప్రోత్సాహం..
కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తి తయారీలో స్టార్టప్‌లు, సహకార వ్యవస్థను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు ఎన్నో ప్రయోజనాలు కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు.

# రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు

## అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు-అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**రాజధాని వార్తలు, అమరావతి:**

- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాన్ని బలపరుస్తున్నాం.
- తెలుగు ప్రజలు పలు సందర్భాల్లో అనేక ఇబ్బందులు పడ్డారు. పొట్టి శ్రీరాములు త్యాగఫలమే మద్రాసుతో ఉన్న మనకు ప్రత్యేకంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది.
- 1953 అక్టోబరు 1న కర్నూలు కేంద్రంగా మొదట ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. తర్వాత ఆంధ్ర–తెలంగాణ భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైంది.
- దేశంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికింది.
- 2014లో మళ్లీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి. దీంతో శాశ్వత చిరునామా లేకుండా మనం ఇబ్బంది పడ్డాం.
- నవ్యాంధ్ర ఏర్పడి పదేళ్లైంది. అయినా రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నాం.
- మా హయాంలో అమరావతిని రాజధానిగా ప్రకటిస్తే...గత ప్రభుత్వం మూడు రాజధానుల ముచ్చట తీసుకొచ్చింది.
- తెలుగు జాతిని ప్రపంచానికి పరిచయం చేసిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు నేలపైన పుట్టిన పీవీ నరసింహారావు అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు.
- ఆర్థిక ఇబ్బందుల వల్ల కనీసం బడ్జెట్ కూడా పెట్టుకోలేక మళ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.
- పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణ వల్ల పబ్లిక్ ప్రవేటు పార్టనర్ షిప్ పెరిగింది. నరేంద్రమోడీ తీసుకొచ్చిన వికసిత్ భారత్ 2047 విజన్ లో భాగంగా ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.
- సమైఖ్య ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 తయారు చేసి అభివృద్ధికి బాటలు వేశాం. అభివృద్ధి చేసుకోవడం వల్ల నేడు దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.
- మనమంతా సమిష్టిగా పనిచేస్తే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసుకోవచ్చు.
- సుమారు 2, 3 కోట్ల మంది తెలుగువాళ్లు విదేశాల్లో ఉన్నారు. ఎక్కువమంది అమెరికాలో ఉన్నారు. అమెరికాలో గత పాతికేళ్లలో వచ్చిన మార్పువల్ల మన భారత సంతతికి చెందిన వారి తలసరి ఆదాయం 1.19 లక్షల డాలర్లుగా ఉంది. మన తరువాత తైవాన్ సంతతికి చెందిన వారి తలసరి ఆదాయం 95,700 డాలర్లుగా ఉంది.
- గత ప్రభుత్వం ఒక్కటే ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టామని గొప్పగా చెప్పుకుంది. మారుమూల ప్రాంతాల్లో సరైన టీచర్లు లేకుండా చదువుకుని అత్యధిక ఆదాయం సాధిస్తున్న స్థితిలో ఉన్నారు. ఇది భారతీయులు...తెలుగువారి సామర్థ్యం.
- గత ఐదేళ్లలో జరిగిన పరిస్థితులు కూడా ఈ సభలో నెమరు వేసుకోవడం చాలా అవసరం.
- జూన్ 4న వచ్చిన ఎన్నికల ఫలితాలు ఒక కొత్త చరిత్ర సృష్టించాయి. ఇది ప్రజా చైతన్యానికి నిదర్శనంగా నిలిచాయి.
- ఎన్డీయే కూటమికి 57 శాతం ఓట్లు వచ్చాయి. చరిత్రలో ఏ పార్టీకి ఈ స్థాయిలో ఓట్లు రాలేదు. నా రాజకీయ జీవితంలో ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదు.
- ఇది మాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం. ఎంపీలకు సాధారణంగా 90 వేలు 80 వేలు మెజార్టీ వస్తుంది. కానీ ఎమ్మెల్యే అభ్యర్థులకు 90 వేల పైన మెజార్టీ రావడం సంతోషకరం.
- 2014లో రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆ ఎన్నికల్లో పోటీ చేయకుండా సహకరించిన వ్యక్తి పవన్ కల్యాణ్.
- నన్ను అరెస్టు చేసినప్పుడు జైలుకొచ్చి పరామర్శించి అనంతరం ప్రభుత్వ ఓట్లు చీలకూడదని పొత్తును ప్రకటించారు. టీడీపీ, జనసేన కలిసిన తర్వాత బీజేపీ కూడా కలయికకు ముందుకొచ్చింది.
- మూడు పార్టీలు కలిసి సునామీ సృష్టించాయి. ఈ విజయాన్ని ఎవ్వరూ ఊహించలేదు. ఈ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టి అన్ని విధాలా అభివృద్ధి చేసేవరకు ఏమాత్రం ఆలోచించకుండా సమైఖ్యంగా ముందుకు వెళ్దామని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానికి మేము హామీ ఇస్తున్నాం.
- మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రం కోసం, తమ బిడ్డల కోసం, భవిష్యత్ తరాల కోసం ప్రజలు ఇచ్చారు.
- ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిన వలస కూలీలు సైతం వచ్చి ఓట్లు వేశారు. వివిధ దేశాల్లో ఉండే తెలుగువారు సైతం లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని వచ్చి ఓట్లు వేశారు.
- ఎప్పుడూ ఓటేయడానికి రానివాళ్లు కూడా వచ్చి అర్థరాత్రి వరకూ ఉండి ఓట్లేశారు. వాళ్లందరికీ నేను ఈ సభ ద్వారా శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా.
- 5 ఏళ్ల పాటు ప్రజలు నరకం చూశారు. నరకమంటే ఎలా ఉంటుందో గతంలో చూశాం. రాష్ట్ర చరిత్రలో గత పాలనలో చీకటి రోజులు చూశాం.
- ఆస్తుల సెటిల్ మెంట్, దొరికిన భూములు, 40 ఏళ్లుగా సంపాయించిన ఆస్తులను సైతం మెడమీద కత్తి పెట్టి రాయించుకున్నారు.
- ఆడబిడ్డల ప్రాణానికి రక్షణ లేదు...మనిషి ప్రాణానికి విలువ లేకుండా చేశారు. క్షేమంగా ఇంటికి తిరిగొస్తామనే ఆశ ఎవ్వరికీ లేని పరిస్థితిని గత ఐదేళ్లు చూశాం.
- ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, విధ్వంసాలు, కబ్జాలు, దాడులు, కేసులే.
- ఇదే సభలో ఉన్న సభ్యులు కూడా గత ప్రభుత్వంలో చాలా మంది ఇబ్బందులకు గురయ్యారు.
- స్పీకర్ స్థానంలో కూర్చొన్న మీలాంటి వ్యక్తిపైన కూడా అత్యాచారయత్నం కేసు పెట్టి వేధించారు. ఇవన్నీ తలచుకుంటే ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నాను. ధూళిపాళ్ల నరేంద్ర, అచ్చెన్నాయుడుపై కేసులు పెట్టారు. రఘురామకృష్ణరాజు ఏమవుతాడో తెలియని పరిస్థితిని కల్పించారు.
- ఉపాధి లేదు, ఉద్యోగాలు లేవు. బాధపడని వర్గం లేదు. జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. అంతటా అభద్రత....అశాంతి, ఆందోళన, అసంతృప్తి వల్లే వీటన్నిటి వల్లే మాకు ఇంతటి మెజార్టీ వచ్చింది.
- గతంలో అహంకారంతో విర్రవీగిపోయారు. అసమర్థత, అవినీతి, విధ్వంసంతో వ్యవస్థలను ఏవిధంగా నాశనం చేశారో చూశాం. రాష్ట్రం బ్రాండ్ ఇమేజీని దెబ్బతీశారు.
- అమరావతి దేవతల రాజధాని. అలాంటి అమరావతిని విధ్వంస చేశారు.
- రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్రం బడ్జెట్‌లో పెట్టింది.
- ఈ రోజు అమరావతి నిర్మాణం పూర్తయింటే రూ.2 లక్షల కోట్ల సంపద మనకు వచ్చిండేది. అప్పులు చేసే అవస్థ తీరేది.
- జీవనాడి పోలవరం 72 శాతం పూర్త చేశాం...అనుకున్నవన్నీ కొనసాగించి ఉంటే 2021 నాటికి పూర్తైపోయిండేది. కావాలని కాంట్రాక్టరును మార్చారు. రివర్స్ టెండరింగ్ అంటూ ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు.
- మళ్లీ డయాఫ్రం వాల్ నుంచి మొదలుపెట్టాలి. కాఫర్ డ్యాం నుంచి పని మొదలుపెట్టాలి. కేంద్రం ఈ రోజు బడ్జెట్‌లో పోలవరాన్ని వీలైనంత తొందర్లో పూర్తి చేస్తామని కేంద్రం నిర్దిష్టమైన హామీ ఇచ్చింది.
- వ్యవసాయ శాఖ పూర్తిగా మూతపడిపోయింది. కాలువల్లో పూడిక తీయలేని పరిస్థితి. వర్షాలు పడితే పొలాలన్నీ నీట మునిగిపోయే పరిస్థితి కల్పించారు.
- ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. ఉన్న ప్రాజెక్టుల గేట్లకు కూడా గ్రీజు కూడా పెట్టలేకపోయారు.
- కొన్ని చోట్ల గేట్లు కొట్టుకుని పోతే తిరిగి వాటిని అమర్చలేని పరిస్థితి. అంతటి భయంకరమైన పాలనను మనం చూశాం.
- ప్రభుత్వ టెర్రరిజంతో పెట్టుబడులు పరారయ్యాయి. అమరరాజా పరిశ్రమను అన్ని విధాలా ఇబ్బందులు పెట్టారు. చివరకు పెట్టుబడులు వేరే రాష్ట్రానికి వెళ్లే పరిస్థితి కల్పించారు.
- సొంతరాష్ట్రంలో పుట్టిన పారిశ్రామికవేత్త కూడా పెట్టుబడి పెట్టలేని పరిస్థితి కల్పించారు.
- దేశంలోనే ఎక్కువ శాతం నిరుద్యోగం ఉన్న రాష్ట్రం ఏపీ. ఐదేళ్లలో విపరీతంగా క్రైం రేటు పెరిగింది. దళితుల హత్యలు పెరిగాయి.
- ప్రజాస్వామ్యాన్ని కాపాడమని అసెంబ్లీకి ప్లకార్డు పట్టుకొచ్చారు. దళితుడి శవాన్ని డోర్ డెలివరి చేసిన వ్యక్తి కూడా ఆ ప్లకార్డు పట్టుకుని వచ్చాడు. అబ్దుల్ సలాం కుటుంబాన్ని నేనెప్పుడూ కూడా మరచిపోలేను. బాధలు భరించలేక అబ్దుల్ సలాం కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకున్నారు.
- అబ్దుల్ సలాం కుటుంబాన్ని పరామర్శించనటువంటి నాటి ముఖ్యమంత్రి నిన్న అదే పార్టీకి ఒకప్పుడు చెందిన ఇద్దరు వ్యక్తులు వ్యక్తిగత కారణాల వల్ల ఒకతను చంపితే దాన్ని రాజకీయం చేస్తూ ఢిల్లీకి పోయి ధర్నా చేయడానికి వెళ్లాడు. ఈ సభకు రాకుండా, సభకు వచ్చే ధైర్యం లేదు.
- డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగిన నేరానికి అతడ్ని వేటాడి వేటాడి పిచ్చివాడ్ని చేసి నడిరోడ్డులో చంపేశారు.
- పెంచిన మద్యం రేట్ల గురించి విమర్శించాడనే నెపంతో ఓం ప్రతాప్ ను చంపి ఆత్మహత్య కింద సృష్టించారు.
- బాపట్ల జిల్లాలో పదో తరగతి బాలుడిపైన అమర్నాథ్ గౌడ్...తన అక్కని అవమానిస్తున్నారని ప్రశ్నించినందుకు పెట్రోలు పోసి తగలబెడితే తగలబెట్టారు...ఆ నిందితులకు రక్షణ కల్పించారు.
- సభలో నాకు జరిగిన అవమానం నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. ఆ ఒక్క రోజే నేను బాధపడ్డా.గత పాలకులు చేసిన అవమానానికి ఇది కౌరవ సభ, ఈ సభలో నేనుండను, దీన్ని గౌరవ సభ చేసిన తరువాత మళ్లీ ఈ సభలో అడుగుపెడతాను అని ఆ రోజు ప్రతిజ్ఞ చేసి బయటకు వచ్చాను. నా బాధను చెప్పుకోవడానికి కూడా నాకు మైకు ఇవ్వలేదు.
- పవన్ కల్యాణ్ ను ఎన్నోసార్లు వ్యక్తిగతంగా విమర్శించారు.
- హూ కిల్డ్ బాబాయ్ ఇది మొదటి నుంచి నా ప్రశ్న. మళ్లీ ఇప్పుడు కూడా అడుగుతున్నా...హూ కిల్డ్ బాబాయ్
- వివేకానంద రెడ్డి హత్య ఎన్నో ట్విస్ట్ లు తిరిగింది. విచారణ చేసిన సీబీఐపైనే ఆరోపణలు చేయించారు.
- విచారణాధికారిపై కేసు పెడితే హై కోర్టు కెళ్లి బెయిలు తీసుకొనే పరిస్థితి వచ్చింది. ఇది రాష్ట్ర చరిత్రలో నేనెప్పుడూ చూడలేదు.
- నేరస్థుడే ముఖ్యమంత్రి అయితే పోలీసులు కూడా ఇక నేరస్థులకు వంత పాడాల్సి వస్తే ఏం జరగాలో అవన్నీ మన రాష్ట్రంలో జరిగాయి.
- సీబీఐ లాంటి సంస్థ వివేకానందరెడ్డి మర్డర్ కేసులో నిందితుడ్ని అరెస్టు చేయడానికి వెళ్లి మేం అరెస్టు చేయలేమని తిరిగి వచ్చేశారు...ఇది ఎవరైనా ఊహించగలరా.?
- కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామా చూశాం. కోడికత్తి డ్రామా పనిచేసింది కానీ, గులకరాయి డ్రామా పనిచేయలేదు. అప్పటికే అర్థమైపోయింది ప్రజలకు.
- 41 వేల కోట్లు అవినీతి జరిగిందని సీబీఐ ఛార్జి షీటు వేసింది. కనీసం అది చూసిన తరువాతైనా మారతారని నేను అనుకున్నాను.
- డబ్బుల పిచ్చితో ఇసుక మద్యం, మైనింగ్, భూములు, సెటిల్‌మెంట్లు చేసి లక్షల కోట్ల రూపాయలు దోపిడీ చేశారు.
- అసమర్థ నిర్ణయాలతో అభివృద్ధి లేక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నా భిన్నమైపోయింది 2014–2019 మధ్య అభివృద్ధి సీఏజీఆర్ 13.5 శాతం ఉంది. 2019 నుంచి యధేచ్ఛగా జరిగిన విధ్వంసం వల్ల వృద్ధి రేటు బాగా పడిపోయింది.
- మూల ధన వ్యయాన్ని 60 శాతం తగ్గించేశారు. జలవనరులపై 56 శాతం ఖర్చు తగ్గించారు. రోడ్లపైన 85 శాతం తగ్గించారు. ఈ రోజు రోడ్లు చూస్తే ప్రభుత్వానికి ఒక సవాల్ గా మారింది. ఈ రోడ్లన్నీ మళ్లీ బాగుచేసే బాధ్యత తీసుకుంటున్నాం.
- రెవెన్యూ వార్షిక వృద్ధి రేటు 12.8 శాతం నుంచి 8.1 శాతానికి తగ్గిపోయింది. మూలధన వ్యయం వృద్ధి 26.4 శాతం నుంచి 3.4 శాతానికి తగ్గిపోయింది. ఒక శాతం వృద్ధి రేటు వల్ల రూ.15వేల కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఈ రోజు 10 శాతం వృద్ధి రేటును 15 శాతం చేయగలిగితే రూ.75వేల కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. కానీ అభివృద్ధి తగ్గిపోయింది.
- ఈ విషయాలన్నీ తెలపడం కోసమే శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నాం. ఇప్పటికే నాలుగు శ్వేతపత్రాలు విడుదల చేశాం. మరో మూడు శ్వేతపత్రాలను సభలో మూడు రోజుల పాటు ప్రవేశపెడతాం. ఒక్క భమూల్లోనే 1.75 లక్షల ఎకరాలను ఇష్టానుసారం దోచుకున్నారు.
- 500 కోట్లు ఖర్చుపెట్టి కొండంతా తొలిచేసి ప్యాలెస్ కట్టారు. ఆ ప్యాలెస్ అంట ఎందుకు కట్టారంటే ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వస్తారంట వాళ్ల కోసమని చెప్తున్నారు.
- ఈ అసెంబ్లీ సమావేశాలు అయ్యాక ఎమ్మెల్యేలతో పాటు నేను కూడా రిషికొండ ప్యాలెస్ సందర్శిస్తాను. ఆ ప్యాలెస్ ఏం చేయాల్లో కూడా నాకు అర్థం కావడం లేదు. ఎవరికివ్వాలి, ఏం చేయాలి?
- 7 స్టార్, 9 స్టార్ హోటల్స్ కూడా దాని ముందు ఏం పనిచేయవు.
- అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చి శిథిలాలు కూడా తీయలేదు. అందుకే కసిగా అమరావతి నిర్మాణం కోసం ముందుకెళదాం
- విద్యుత్తు రంగంపై 1.29 లక్షల కోట్లు అప్పులున్నాయి. ఒక్క మైనింగ్ డిపార్టుమెంటు 20 వేల కోట్లు దోచుకున్నారు.
- ఇసుక దోపిడి జరుగుతోందని ఎవరైనా రోడ్డుమీదకు వస్తే ఇంటి వద్దనే వాళ్లందర్నీ నిర్బంధించి పోలీసు కాపలాలు పెట్టారు.
- ఒక వ్యక్తి చెడ్డ వాడు అయితే కుటుంబం నష్టపోతుంది. పాలకుడు నేరస్థుడు, దోపిడీదారుడైతే ఆ రాష్ట్రం మొత్తం నష్టపోతుంది. 2019లో నేను దండం పెట్టి అడిగినా... ప్రజలు కూడా ఆశపడ్డారు ఏదో చేస్తాడని నమ్మారు.
- శాశ్వతంగా రాజకీయాలకు అర్హతలేని వ్యక్తి జగన్. రాజకీయాల్లో ఎవరైనా ఉండొచ్చు కానీ ఇలాంటి వ్యక్తులు మాత్రం ఉండటానికి అర్హత లేదు.
- చిన్న పార్టీకి చెందిన నాయకుడిపైన అయినా దాడి చేయాలన్నా, విమర్శించాలన్నా భయపడే రోజులుండేవి. అవన్నీ పోయి ఇష్టానుసారం ప్రవర్తించారు.
- పులివెందులలో ఇప్పటికి కూడా అక్కడ ప్రజలు ఓట్లేస్తే వీళ్లు గెలవలేదు. ఎవరైనా వేరే పార్టీకి వేస్తే వాళ్లు అక్కడ బతకరు. ఎన్నికలయ్యాక కూడా కక్ష తీర్చుకునే పరిస్థితి.
- ఉమ్మడి కడపజిల్లాలో 7 సీట్లు ఇచ్చారు. పులివెందుల లాగా రాష్ట్రమంతటా తయారు చేస్తానని ఆయన అంటుండేవాడు.
- 25 నియోజకవర్గాల్లో ఏకగ్రీవాలు చేసుకోవాలని ప్రయత్నించారు.
- నా రాజకీయ జీవితంలో ఏ నాడూ హత్యకు హత్యే సమాధానంగా వ్యవహరించలేదు. కక్ష రాజకీయాలకు వెళితే రావణకాష్టంగా మారుతుంది.
- తప్పు చేసిన వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలను..చట్టపరంగా శిక్షిస్తాం. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రతీకారం తీర్చుకుంటామంటే సమస్యలు వస్తాయి.
- నేరగాళ్లకు ఒకే హెచ్చరిక చేస్తున్నా....మొన్నటి వరకు అధికారం అండతో నేరాలు ఘోరాలు చేశారు.ఇక సాగవని గట్టిగా ఈ సభ ద్వారా హెచ్చరిస్తున్నా.
- ఒకప్పుడు తీవ్రవాదుల సమస్యను చాలా సులభంగా పరిష్కరించాం. ముఠా నాయకుల సమస్య కొద్దిగా ఇబ్బంది కలిగింది. అలాంటి ముఠాలను పూర్తిగా రూపుమాపిన చరిత్ర తెలుగుదేశానిదే.
- బయట గొడవ చేస్తారు..హత్యలు చేస్తారు...ఆ నేరం మాపై వేస్తారు. మళ్లీ సభలోపలికి వచ్చి గొడవ చేస్తారు. ఇది చాలా ప్రమాదకరం.
- మదనపల్లి ఆర్డీఓ ఆఫీసు ఫైళ్లు తగలబెట్టారు. ఎన్నికల ఫలితాలు రాకముందు తాడేపల్లిలోని సీఐడీ ఆఫీసులో ఫైళ్లు అన్నీ తగలబెట్టారు. ఎన్నికలయ్యా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఫైళ్లను కరకట్టపైన తగలబెట్టారు.
- నిన్న సాక్షాత్తు మదనపల్లి సబ్ కలెక్టరు ఆఫీసులో 22ఏ, అసైన్డ్ భూముల రికార్డులు తగలబెట్టారు.
- ప్రాథమిక దర్యాప్తులో షార్ట్ సర్క్యూట్ కాదు ఉద్దేశపూర్వకంగా కాల్చేశారని తేలింది.
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా పెరిగాయి. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం తప్పేమీ కాదు.
- ఆత్మకూరులో ఉన్నపళంగా కొన్ని కుటుంబాలను బహిష్కరణ చేస్తే పరామర్శించడానికి నాకు ఐదు ఏళ్లు సాధ్యం కాలేదు.
- వినుకొండలో హత్య జరిగిన ప్రదేశానికి జగన్ వెళ్తుంటే మేము అభ్యంతరం చెప్పలేదు. అదీ వాళ్లకు మాకు ఉన్న తేడా.
- గవర్నర్ వచ్చే సమయంలో ఆయనకు అడ్డం పడి గొడవ చేస్తున్నారంటే అది ఏవిధంగా సంస్కారమో నాకు అర్థం కావడం లేదు.
- ఫేక్ రాజకీయాలను సహించం..అబద్దాలు చెప్పి రాజకీయాలు చేయాలంటే ఉపేక్షించం.
- మేము అధికారంలోకి వచ్చాక 36 మందిని చంపామని చెప్పారు...36 మంది పేర్లు ఇమ్మంటే పేర్లు ఇవ్వలేదు.
- 2019లో గుండెపోటుతో వివేకానందరెడ్డి మరణం అని సాక్షిలో స్క్రోలింగ్ వచ్చింది. చూసి నేను కూడా అయ్యో పాపం అని బాధపడ్డానంటే నన్ను కూడా మభ్యపెట్టగలిగారు.
- కానీ జగన్ మాత్రం హెలీకాప్టర్ లేదా విమానంలో రావొచ్చు...కానీ సాయంత్రానికి రోడ్డు మార్గంలో వచ్చారు.
- మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర. నా చేతిలో కత్తి పెట్టి నాటకాలాడారు.
- రాష్ట్రంలో శాంతి భద్రతలు పరిరక్షిస్తాం...ఎవరు విఘాతం కలిగించినా నిర్మొహమాటంగా శిక్షిస్తాం.
- మళ్లీ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ని ప్రమోట్ చేసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిస్థితులు లేదు. పెట్టుబడులు పెట్టేందుకు కొంతమంది రావడానికి ముందుకొచ్చినా ఇంకా సమస్యలున్నాయి.
- రాష్ట్ర అప్పులు రూ.10లక్షల కోట్లకు పెరిగాయి. అప్పు కట్టాలి, వడ్డీ కట్టాలి, మళ్లీ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి. గత ప్రభుత్వ విధ్వసంతో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడింది. .
- ఈ పరిస్థితులన్నీ చూసి భయపడి పారిపోవటానికి ఈ కూటమి ప్రభుత్వం సిద్ధంగా లేదు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసే బాధ్యత మాది. ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ వస్తాం.
- నేను వెళ్లేటప్పుడు సెక్యూరిటీ కోసం ఒక నిమిషం ట్రాఫిక్ ఆపండి తప్ప నేను కూడా ఐదు నిమిషాలు లేటు అయినా పరవాలేదు నేనుంటాను తప్ప ముఖ్యమంత్రి వచ్చాడని హంగామా చేసి మళ్లీ పరదాలు కట్టడం, చెట్లు నరికేయడం, రెడ్ కార్పెట్ వేయడం చేయొద్దని చెప్పాను.
- 974 కిలోమీటర్ల తీరప్రాంతం రాష్ట్రానికి ఉంది. పోర్టులు, ఏర్పాటు చేసుకోవాలి. రాత్రికి రాత్రే అన్నీ అయిపోతాయని చెప్పలేం.
- మొట్టమొదటి సారి కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తగిన గుర్తింపు వచ్చింది. వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇచ్చారు. మొదటి సారి ప్రకాశం జిల్లాను కూడా ఇందులో పొందుపరచడం చాలా సంతోషం. సూపర్ సిక్స్ తప్పకుండా అమలు చేస్తాం. మొదటి సంతకం ఐదు అంశాలపై పెట్టాను. మెగా డీఎస్సీ, 16,350 ఉద్యోగాలకు డీఎస్సీపై సంతకం చేశాం. వీలైనంత తొందరల్లో ఆ ప్రక్రియ పూర్తి చేస్తాం.
- పింఛన్లు... రూ.3000 నుంచి రూ.4000, వికలాంగులకు రూన.3000 నుంచి రూ.6000 పెంచాం. వాలంటీర్లు లేకపోతే పింఛన్ల పంపిణీ అసాధ్యమని అన్నారు. కానీ సాధ్యమని నిరూపించాం.
- అన్నా క్యాంటీన్లు. రూ.5కే భోజనం ఆగస్టు 15 నుంచి ప్రారంభిస్తాం. కనీసం వంద క్యాంటీన్లు ప్రారంభిస్తాం. మిగిలిన తరువాత దశలో ఓపెన్ చేస్తాం.
- స్కిల్ సెన్సెస్.. దేశంలో ఎక్కడా చేయని విధంగా ఎందుకు మనం స్కిల్ సెన్సెస్ చేయకూడదని నేను పవన్ కలిసి రూపుకల్పన చేశాం.
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్..ఇది భయంకరమైన చట్టం. ఒక దుర్మార్గుడు అధికారంలోకి వస్తే ప్రజల ఆస్థులకు కూడా ఏవిధంగా రక్షణ ఉండదో ఆ చట్టం చెబుతుంది. దీన్ని కూడా రద్దు చేస్తూ మొదటి సంతకం చేశాం.
- రాష్ట్రాభివృద్ధే ఏకైక లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ముందుకు సాగుతుంది.

RAJADHANIVARTALU.COM
9440662699

# కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి తోడ్పాటును ఇచ్చేలా ఉంది...చంద్రబాబు

- **కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి తోడ్పాటును ఇచ్చేలా ఉంది**
- **ఇది ప్రగతిశీల బడ్జెట్-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**




**రాజధాని వార్తలు, అమరావతి:**: కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి తోడ్పాటును ఇచ్చేలా ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

కేంద్ర బడ్జెట్ పై తనను కలిసిన మీడియాతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ముచ్చటించారు. తన ఢిల్లీ పర్యటనల సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము కేంద్రం ముందు ఉంచిన ప్రతిపాదనలు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి నిధులు ప్రకటించడం వల్ల ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని అన్నారు. కేంద్రం అండగా ఉంది అనే భావనతో యాక్టివిటీ. మరింత పెరుగుతుందని...ఈ కారణంగా రాష్ట్రానికి పన్నుల రూపేణా ఆదాయం లభిస్తుందని అన్నారు. నిధులు ఏ రూపేణా వచ్చినా, అది రాష్ట్రానికి ఎంతో ఉపయోగం అని అన్నారు. రాజధాని నిర్మాణం వేగం పుంజుకోవాలంటే ఈ నిధులు ఎంతో ఉపయోగ పడతాయని సిఎం అన్నారు. వివిధ ఏజన్సీల ద్వారా వచ్చే అప్పులకు కేంద్రం పూచీకత్తు ఇస్తుందని అన్నారు. వీటికి అదనంగా మరి కొంత గ్రాంట్ కూడా వస్తుందని అభిప్రాయపడ్డారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ ఏడాది ఇంత మేర నిధులు అని పెట్టకపోయినా పూర్తి చేసే బాధ్యత తమదే అని కేంద్రం ప్రకటించిందని...ఇది మంచి పరిణామమని , మనం కోరుకుంది కూడా ఇదేనని చంద్రబాబు అన్నారు. వెనుకబడి జిల్లాలకు ఇచ్చే సాయం బుందేల్ ఖండ్ ప్యాకేజి తరహాలో ఉంటుందని భావిస్తున్నామని తెలిపారు.

ఈ ప్యాకేజీలో పారిశ్రామిక రాయితీలు కూడా వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన ప్రధాని మోదీకి ఎక్స్ ద్వారా సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం ప్రకటించిన సాయం రాష్ట్ర పునర్ నిర్మాణానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదే విధంగా ప్రగతి శీల, కాన్ఫిడెన్స్ పెంచే కేంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన ప్రధానికి, కేంద్రానికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు.

## " టిండాల్ కం డ్రైవర్ " కోర్సు శిక్షణ పొందుటకు దరఖాస్తులు ఆహ్వానం

**ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతం నుండి అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేయవచ్చును..**

**- మత్స్య శాఖ అదనపు సంచాలకులు టి. సుమలత...**

" టిండాల్ కం డ్రైవర్ " కోర్సు 73వ బ్యాచ్ లో శిక్షణ పొందుటకు గాను అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని మత్స్య శాఖ అదనపు సంచాలకులు టి. సుమలత ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి నుండి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తు చేయవచ్చు. శిక్షణ కాలం ది. 01-09-2024 నుండి ప్రారంభం అయి ఒక సంవత్సర కాలం పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఆధునిక సాంకేతిక పద్దతులతో యంత్రపు నావ / బోటులో చేపల వేటలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, పూర్తి చేసిన దరఖాస్తు, సంబంధిత సెర్టిఫికెట్ లు నకళ్ళను జత పరిచి ది. 10-08-2024వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తులను ఆయా జిల్లాల మత్స్య శాఖ అధికారి వారి కార్యాలయంలో నేరుగా అందజేయవచ్చునని, లేక పోస్టల్ ద్వారా పంపించవచ్చునని ఆమె తెలిపారు.

దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు ది. 23-08-2024వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ, జగన్నాధపురం, కాకినాడ-2 కార్యాలయం నందు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్ లతో ఇంటర్వ్యూ కు హాజరు కావాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.

దరఖాస్తు నమూనా మరియు పూర్తి వివరములు కొరకు

www.fisheries.ap.gov.in

వెబ్ సైట్ నుండి పొందవచ్చునని మత్స్య శాఖ అదనపు సంచాలకులు టి,. సుమలత ఒక ప్రకటనలో కోరారు.

RAJADHANIVARTALU.COM
9440662699

# 24న ఢిల్లీలో ధర్నా-వైయస్‌జగన్...

వైయస్‌ఆర్‌సీపీ కోసం పని చేశాడని రషీద్‌ను హత్య చేశారు

వ్యక్తిగత కారణాలని పోలీసులు క్రియేట్ చేశారు

హత్య చేసిన జిలాని వైయస్‌ఆర్‌సీపీ కార్యకర్త అని దుష్ప్రచారం చేశారు

నిందితుడు జిలాని టీడీపీ మనిషే

రాష్ట్రపతి, ప్రధాని, హోం మంత్రి అపాయింట్‌మెంట్ కోరతాం

ఢిల్లీలో ధర్నా చేస్తాం..రాష్ట్రపతి పాలనను డిమాండు చేస్తాం



**రాజధాని వార్తలు, అమరావతి:** ఏపీలో అరాచక పాలనకు నిరసనగా ఈ నెల 24వ తేదీ బుధవారం ఢిల్లీలో ధర్నా చేస్తామని వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దారుణ హత్యకు గురైన వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రషీద్ కుటుంబాన్ని వైయస్ జగన్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం ఢిల్లీలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ధర్నా చేస్తున్నట్లు వైయస్ జగన్ ప్రకటించారు. ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండు చేస్తామని చెప్పారు. ఢిల్లీలో ప్రధాని సహా అందరినీ కలుస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు కేంద్రానికి వివరిస్తామన్నారు.

ఎవరిని అడిగినా చెబుతారు:
రాష్ట్రంలో ఈరోజు ఒక ఆటవిక పాలన సాగుతోంది. గత 45 రోజులుగా రాష్ట్రంలో పరిస్థితి ఏమిటన్నది ఏ సామాన్యుడిని అడిగినా కూడా, ఆ సామాన్యుడి నోటి నుంచి వచ్చే మాట ఒక్కటే.. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అన్నది లేదు అన్నది.

టీడీపీ వారైతే చాలు..:
రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతోంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వారు ఎవరైనా సరే, వారు తెలుగుదేశం పార్టీ వారు అయితే చాలు, ఎవరినైనా సరే, పోయి కొట్టొచ్చు. ఎవరి ఆస్తిని అయినా ధ్వంసం చేయొచ్చు. ఎవరినైనా కూడా హత్య చేయొచ్చు. ఎవరి మీద అయినా హత్యాయత్నం చేయొచ్చు.

నీచమైన సంస్కృతి:
తెలుగుదేశం పార్టీ వారు ఏం చేసినా కూడా, పట్టించుకోకుండా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తారు. అటు వైపు నుంచి ఇంకా ఎవరైనా కేసు పెడితే.. పోలీసులు దొంగ కేసులు కూడా బనాయిస్తారు అనే ఒక నీచమైన సంస్కృతి ఈరోజు రాష్ట్రంలో రాజ్యమేలుతోంది.

ఇదేనా మీ పాలన?:
చంద్రబాబునాయుడుగారిని ఒకటే ఒకటి అడుగుతున్నాను. ఈ 45 రోజుల పాలనలో ఏకంగా 36 రాజకీయ హత్యలు జరిగాయి. 300కు పైగా హత్యాయత్నాలు జరిగాయి. ఇంకా తెలుగుదేశ్యం పార్టీ వారి వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. 560 చోట్ల ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. ఇంట్లో చొరపడుతున్నారు. ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. షాపులను కాల్చేస్తున్నారు. వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులకు చెందిన చీనీ చెట్లు నరికేస్తున్నారు. 490 చోట్ల ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. ఇవి కాక 1000కి పైగా దౌర్జన్యాలు, దాడులు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 45 రోజుల తరవాత రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఇది.

ఈ హత్య ఒక ఉదాహరణ:
ఆలోచన చేయమని నేను అడుగుతున్నాను. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి, ఈ రషీద్ కేసు ఒక ఉదాహరణగా తీసుకొండి.
ఇదే జిల్లాకు ఇంతకు ముందు రవిశంకర్‌రెడ్డి అనే ఒక మంచి ఆఫీసర్ ఎస్పీగా ఉన్నారు. ఆయన సమర్థుడు. అయితే ఎన్నికల ముందు వీళ్లకున్న పలుకుబడితో ఆ ఆఫీసర్‌ను తప్పించేశారు. ఆ తరవాత వీళ్లకు కావాల్సిన బిందుమాధవ్ అనే ఆఫీసర్‌ను ఎస్పీగా తెచ్చుకున్నారు. ఈ బిందుమాధవ్ అనే అధికారి ఎంత అన్యాయస్తుడంటే.. చివరకు ఎన్నికల సంఘమే నిర్ణయం తీసుకుని ఆయన్ను సస్పెండ్ చేసింది. ఆ తరవాత ఎన్నికల సంఘమే.. మల్లికాగర్గ్ అనే అధికారిని జిల్లా ఎస్పీగా నియమించింది. అయితే చంద్రబాబునాయుడుగారు అధికారం చేపట్టగానే, ఆమెను పంపించేశారు. ఆ ఆఫీసర్ తెలుగుదేశం పార్టీ వారికి సహకరించదు లఅని చెప్పి, ఆమెను పంపించేసి, వీళ్లకు సంబంధించిన వ్యక్తి శ్రీనివాస్ అనే ఆఫీసర్‌ను జిల్లా ఎస్పీగా తెచ్చుకున్నారు.

కొత్త ఎస్పీ వచ్చిన వెంటనే..:
జిల్లాకు ఈ కొత్త ఎస్పీ వచ్చిన రెండు, మూడు రోజులకే ఈ హత్య జరిగింది. ఆ హత్య కూడా ఏమిటి? నడిరోడ్డు మీద, ప్రజలందరూ చూస్తుండగా నరికి చంపారు. హతుడు రషీద్ ఒక సామాన్య వ్యక్తి. ఒక వైన్‌షాప్‌లో పని చేసుకుంటూ తన జీవితం కొనసాగిస్తున్నాడు. అలాంటి సామాన్యమైన వ్యక్తిని అందరూ చూస్తుండగానే, నడిరోడ్డు మీద కత్తితో దారుణంగా నరకడం.. అలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులందరినీ రాష్ట్రమంతా ఇలా కిరాతకంగా నరికి చంపుతాం.. అన్న మెసేజ్ పంపడం..

మీడియా ముసుగులో..:
పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. పోలీసు వ్యవస్థ కూడా వీళ్లదే. ఇదే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 కూడా పత్రికలు, మీడియా ముసుగులో ఏ స్థాయికి దిగాజారారో ఒక్కసారి గమనించమని అడుగుతున్నాను.

ఈనాడులో ఓ స్టోరీ. అప్పుడెప్పుడో ఈ జిలానీకి చెందిన మోటార్‌బైక్ కాలిందట. దాన్ని వైయస్‌ఆర్ కాంగ్రెస్ వాళ్లు కాల్చారట. అందుకే ఈ హత్య జరిగిందన్న ఒక దిక్కుమాలిన కథనం రాశారు. అలా వీరు చేస్తున్న దుష్ప్రచారాలు, చెబుతున్న అబద్ధాలకు వీరంతా సిగ్గుతో తల దించుకోవాలి.

తీరా చూస్తే.. ఇదీ వాస్తవం:
తీరా చూస్తే, ఆ మోటార్‌బైక్ జిలానీకి చెందింది కాదు. ఆసిఫ్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిది. ఆ ఘటనపై ఆసిఫ్ ఫిర్యాదు మేరకు పోలీసులు టీడీపీ నాయకులపై కేసు కూడా నమోదు చేశారు. మోటార్‌బైక్‌ను తగలబెట్టడమే కాకుండా, ఆసిఫ్ తల కూడా పగలగొట్టారని ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఏడాది జనవరి 17న ఆసిఫ్ ఫిర్యాదు చేస్తే.. పోలీసులు కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కూడా రాశారు. అయితే ఆ ఘటన ఎప్పుడో జరిగిందని, దానిపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదంటూ.. తప్పుడు ప్రచారం కూడా చేశారు. కానీ, ఆ ఘటన జరిగింది ఈ ఏడాది జనవరి 17న.

అసలు జరిగిన ఘటన. ఆసిఫ్ బైక్ కాల్చేశారు. ఆయన ఎవరు అంటే, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడు. ఆ పని చేసింది ఎవరు అంటే, తెలుగుదేశం పార్టీ నాయకులు. టీడీపీ మాజీ ఛైర్మన్ ఫహీమ్. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆయూబ్‌ఖాన్.

వాస్తవాల దారుణ వక్రీకరణ:
ఎంత దారుణంగా వాస్తవాలు వక్రీకరిస్తున్నారంటే.. కొత్తగా ఎస్పీ వస్తాడు. ఆయన వచ్చిన మూడు రోజులకే హత్య జరుగుతుంది. ఘటన జరిగిన గంటకే బయటకు వచ్చిన ఎస్పీ ఏం చెప్పాడంటే.. ఈ హత్యకు కారణం ఇద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత కక్షలని, అందుకే జిలానీ, రషీద్‌ను చంపాడని ప్రకటించారు.

మరి ఇదేమిటి?:
కేసు పెట్టామని చెబుతున్నారు. మరి నేను అడుగుతున్నాను. కేసు పెట్టినప్పుడు, ఒట్టి జిలానీ మీదనే కేసు పెట్టారు..

(మరి ఇదేమిటి? అంటూ ఒక ఫోటో చూపారు..)

ఇందులో జిలానీ అనే వ్యక్తి, స్వయంగా ఇక్కడి ఎమ్మెల్యే భార్యకు కేక్ తినిపిస్తున్నాడు. అంటే వీళ్ల మధ్య సంబంధాలు ఎంత బలంగా ఉన్నాయో చెప్పడానికి, ఇంతకన్నా నిదర్శనం కావాలా?.

లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వారు కేక్ కట్ చేయడం. ఆ కేక్‌ను ఈ జిలానీ అనే వ్యక్తి స్వయంగా ఎమ్మెల్యే భార్యకు తినిపించడం.. జిలానీకి టీడీపీ నాయకులతో అంత సత్సంబంధాలు ఉన్నాయి..

(అంటూ ఎమ్మెల్యేతో, ఆయూబ్‌ఖాన్, షమీమ్‌ఖాన్‌తో జిలానీ దిగిన ఫోటోలు చూపారు)

మరి వీళ్లెవరూ కేసులో ఎందుకు లేరు? వారిపై కేసు ఎందుకు నమోదు చేయలేదు?. ఇంతకన్నా అన్యాయం ఇంకా ఏమైనా ఉంటుందా?.

ఎంపీ నియోజకవర్గంలో తిరగొద్దా?:
నిన్న కూడా మిథున్‌రెడ్డి అంశం మీరంతా చూశారు. సాక్షాత్తూ ఒక సిట్టింగ్ ఎంపీ, తన నియోజకవర్గంలో తిరగకూడదా? పుంగనూరు ఎంపీ నియోజకవర్గంలో ఉంది. తన పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు సెగ్మెంట్లలో ఒక అసెంబ్లీ నియోజకవర్గం పుంగనూరు. ఆ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఆ ఎంపీ తండ్రి. ఆయనే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.

ఈ పరిస్థితి ఎక్కడైనా ఉందా?:
అదే పుంగనూరులో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప ఉంటున్నారు. ఆయన ఇంటికి ఎంపీ మిథున్‌రెడ్డి వెళ్లినప్పుడు, ఆ ఇంటిని దిగ్బంధం చేసి, ఇంటి మీద రాళ్లు వేసి, కార్లు ధ్వంసం చేసి.. చివరకు రెడ్డప్ప కారును ఏకంగా తగలబెట్టి.. ఇవన్నీ పోలీసుల సమక్షంలోనే జరిగాయంటే... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయిన ఇంత దారుణ పరిస్థితి ఇంకా ఎక్కడైనా కనిపిస్తుందా?.

దొంగ కేసులు పెడుతున్నారు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించే పరిస్థితి తెచ్చారు. లా అండ్ ఆర్డర్ చివరకు ఏ స్థాయికి పడిపోయిందంటే.. దాని గురించి పోలీసులు పట్టించుకునే పరిస్థితి లేదు. అమ్మాయిల మీద అత్యాచారాలు జరుగుతున్నాయి. పోలీసులెవ్వరూ పట్టించుకోవడం లేదు. అఘాయిత్యాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. వాటన్నింటినీ పట్టించుకోవాల్సిన అవసరం ఏముంది? చంద్రబాబునాయుడుగారు పట్టించుకోవద్దంటున్నారు కదా, అని చెప్పి వదిలేసిన పరిస్థితులు.

ఆనాడు అన్నీ సవ్యంగా..:
నేను ఒకటే గుర్తు చేస్తున్నా. గతంలో వైయస్‌ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా తెలుగుదేశం పార్టీ వారిని కొట్టండి. చంపండి. వారికి ప్రభుత్వ పథకాలు ఇవ్వొద్దు.. అని ఏ రోజు కూడా చెప్పలేదు. అక్కచెల్లెమ్మల చేతిలోని ఫోన్లలో దిశ యాప్ ఉండేది. ఏ ఆపద వచ్చినా ఆ ఫోన్‌ను అయిదుసార్లు ఊపినా లేక యాప్ (ఎస్‌ఓఎస్) బటన్ నొక్కినా, వెంటనే పోలీసులు అక్కడికి చేరుకునే పరిస్థితి ఉండేది. కానీ ఈరోజు లా అండ్ ఆర్డర్ పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయాయి.

అసలు ఎందుకీ పరిస్థితి వచ్చింది?. కారణం, చంద్రబాబునాయుడుగారు అనే వ్యక్తి, తప్పుడు మాటలు చెప్పి, తప్పుడు వాగ్దానాలు చేసి, ప్రజలను మోసం చేసి, వారికి ఆశలు కల్పించి, ముఖ్యమంత్రి పదవిలోకి ఎక్కాడు.

అదే జగన్ ఉండి ఉంటే..:
చంద్రబాబునాయుడుగారిని నేను అడుగుతున్నాను. ఇదే జగన్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే.. గత 5 సంవత్సరాల పాలన చూడండి.
ప్రతి మూడు నెలలు గడవగానే.. ఆ త్రైమాసిక విద్యాదీవెన వచ్చి ఉండేది. ఈరోజు జనవరి, ఫిబ్రవరి, మార్చి.. ఆ క్వార్టర్ విద్యాదీవెన పోయింది. అలాగే ఏప్రిల్, మే, జూన్.. ఆ క్వార్టర్‌ది కూడా పోయింది. అంటే, రెండు క్వార్టర్ల విద్యాదీవెన బకాయిలు. జగనే ఉండి ఉంటే, అవి ఇచ్చేవాడు. పిల్లలకు మేలు జరిగి ఉండేది.

జగనే ఉండి ఉంటే, ప్రతి ఏప్రిల్‌లో వసతిదీవెనకు సంబంధించిన ఒక వాయిదా తల్లి ఖాతాలో పడి ఉండేది.

జగనే ఉండి ఉంటే, ఈపాటికే రైతు భరోసా కింద తొలి విడత సాయం అంది ఉండేది.

జగనే ఉండి ఉంటే, అమ్మ ఒడి డబ్బులు ఈపాటికే తల్లులకు వచ్చి ఉండేది. ప్రతి జూన్‌లో అమ్మ ఒడి డబ్బులు తల్లులకు వచ్చి ఉండేవి.

జగనే ఉండి ఉంటే, ప్రతి ఏప్రిల్‌లో అక్కచెల్లెమ్మలకు సంబంధించిన సున్నా వడ్డీ డబ్బులు, ఈపాటికే వచ్చి ఉండేవి.

జగనే ఉండి ఉంటే, మత్స్యకార భరోసా. ప్రతి ఏప్రిల్ నుంచి జూన్ వరకు.. ఇచ్చే ఆ సాయం అంది ఉండేది.

ఈరోజు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడం.. ఇప్పుడు గత ఎన్నికల ముందు చంద్రబాబుగారు చెప్పిన మాటలు నమ్మిన ప్రతి అక్కచెల్లెమ్మ ఎదురు చూస్తోంది.
చంద్రబాబు ఏమేం హామీలు ఇచ్చారు:

ఎన్నికల ముందు చంద్రబాబుగారు ఏం చెప్పారు?. జగన్ అయితే ఒక్క రూ.15 వేలు మాత్రమే ఇస్తాడు. అదే మేం అధికారంలోకి వస్తే.. రూ.15 వేలు నీకు, రూ.15 వేలు నీకు, రూ.15 వేలు నీకు.. మీ ఇంట్లో నలుగురు పిల్లలు ఉన్నారా? అంటే మీకు రూ.60 వేలు వస్తాయి.

మళ్లీ ఆ ఇంట్లో అమ్మను చూపించి, నీకు రూ.18 వేలు ఇస్తాం అన్నారు. ఈ మాటలన్నీ చెప్పారు. ఈరోజు ప్రతి అక్కచెల్లెమ్మ ఎదురు చూస్తోంది. ఇంకా ఎన్నికల ముందు నీవు చెప్పిన మాట ఏమిటి?

18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు ఉన్న ప్రతి అక్కచెల్లెమ్మకు నెలకు రూ.1500 ఇస్తాం అన్నావు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో 4.12 కోట్ల మంది ఉన్నారు. అంటే దానర్థం ఏమిటి? వారంతా 18 ఏళ్లకు పైబడిన వారే కదా? మరి అందులో 2.10 కోట్ల మంది అక్కచెల్లెమ్మలు ఉన్నారు. అంటే వారంతా 18 ఏళ్లకు పైబడిన వారే కదా?

వారంతా అడుగుతున్నారు:
రాష్ట్రంలో పెన్షన్ తీసుకుంటున్న అక్కచెల్లెమ్మలను పక్కన పెడితే, ఏకంగా 1.80 కోట్ల మంది అక్కచెల్లెమ్మలు మీరు ఇస్తామని చెప్పిన నెలకు రూ.1500 సాయం గురించి అడుగుతున్నారు.

ఇవాళ ప్రతి పిల్లాడు అడుగుతున్నాడు. జగన్‌మామ ఉన్నప్పుడు అమ్మ ఒడి కింద, మా అమ్మకు రూ.15 వేలు ఇచ్చేవాడు..

నువ్వు తల్లికి వందనం అన్నావు. మా ఇంట్లో నలుగురు పిల్లలం ఉన్నాం. మరి మాకు రూ.60 వేలు ఇవ్వాలి. ఎప్పుడు ఇస్తావు అని అడుగుతున్నారు.

ప్రతి రైతు అడుగుతున్నాడు. ఈ ఏడాది సాగు పనులు మొదలయ్యాయి. వైయస్ జగన్ ఉండి ఉంటే, ఇప్పటికే రైతు భరోసా సొమ్ము వచ్చి ఉండేదని. నీవు రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇస్తానన్నావు. రాష్ట్రంలో 50 లక్షల మంది రైతులు ఆ సాయం గురించి అడుగుతున్నారు.

ఇవాళ పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలు అడుగుతున్నారు. వారు ఏప్రిల్‌లో సున్నా వడ్డీకి సంబంధించిన డబ్బులు కట్టాలి. మరి ఆ డబ్బు ఎందుకు కట్టడం లేదని వారు అడుగుతున్నారు.

ఇంకా చదువుకునే పిల్లలు కూడా అడుగుతున్నారు. వారి ఫీజులు మీరు ఇవ్వడం లేదు. వారి కాలేజీ యాజమాన్యాలు అడుగుతున్నాయి. ఫీజు మీరు చెల్లించకపోవడంతో, వారికి కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. రెండు త్రైమాసికాలకు సంబంధించిన విద్యాదీవెన ఎందుకు ఇవ్వడం లేదని అడుగుతున్నారు.

వసతి దీవెన ఎందుకు ఇవ్వడం లేదని తల్లులు అడుగుతున్నారు. మత్స్యకారులు కూడా అడుగుతున్నారు తమ సాయం గురించి.

అందని దృష్టి మళ్లించేందుకే..:
వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, వారు ప్రశ్నించే పరిస్థితి రాకుండా ఉండేందుకు, వారిలో భయాందోళనలు సృష్టించే కార్యక్రమంలో భాగంగా, ఈ మాదిరిగా దాడులు చేస్తూ, అన్యాయాలు చేస్తూ.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు.

నిరసన కార్యక్రమాలు:
నేను ఒకటే హెచ్చరిస్తున్నాను. కచ్చితంగా వీటన్నింటిపై నిరసన చేస్తాము. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా, ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం రోజున, ఆయన ప్రసంగాన్ని అడ్డుకుంటూ, ఆయనను నిలదీస్తూ.. మా నిరసన గళం విప్పుతాం.

దాని తరవాత మంగళవారం నాడు, వైయస్సార్‌సీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ ఢిల్లీ వెళ్తారు. ఆ మర్నాడు ఢిల్లీలో సింబాలిక్ ప్రొటెస్ట్ చేస్తాము. రాష్ట్రంలో కొనసాగుతున్న దాడులు, ఇక్కడ దిగజారిన శాంతి భద్రతల పరిస్థితిని దేశమంతా గుర్తించేలా, వారు కూడా మాకు అండగా నిల్చేలా ఆ కార్యక్రమం చేస్తాం.

ఆ అవసరాన్ని వివరిస్తాం:
ఇప్పటికే ప్రధానమంత్రిగారి అపాయింట్‌మెంట్ కోరాం. రాష్ట్రపతి, హోం మంత్రిగారి అపాయింట్‌మెంట్ కూడా కోరుతాం. వారు అపాయింట్‌మెంట్ ఇస్తే.. కలిసి ఇక్కడి దారుణ పరిస్థితి వివరిస్తాం.
అలా ఇక్కడ రాష్ట్రపతి పాలన పెట్టాల్సిన అవసరం ఎంత ఉంది? అన్న విషయాన్ని గట్టిగా వారి తీసుకువెళ్లడం జరుగుతుంది.

ఇది ధర్మమేనా?:
ఇక ఈ ఘటనకు సంబంధించి, మా ప్రధాన డిమాండ్ ఒకటే. ఆ కుటుంబం ఏం పాపం చేసిందని ఆ పిల్లాడిని దారుణంగా చంపారు. అలా చంపడమే కాకుండా, ఆ పిల్లాడి మీద దుష్ప్రచారం కూడా చేస్తున్నారు. అతడిని హంతకుడిగా, ఫ్యాక్షన్ లీడర్‌గా చూపే ప్రయత్నం చేస్తున్నారు. అలా ఆ కుటుంబంలోని వారి జీవితాలతో ఆడుకుంటూ, వ్యక్తిత్వ హననం చేయడం ధర్మమేనా?

బాబు క్షమాపణ చెప్పాలి:
పోలీసులు అంత దారుణంగా ఎలా వ్యవహరిస్తారు? ప్రేక్షకపాత్ర ఎలా పోషిస్తారు?. దీనికి చంద్రబాబునాయుడుగారు క్షమాపణ చెప్పాలి. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు ఖండించి, ప్రజలకు క్షమాపణ చెప్పి, ఇక మీదట ఇలాంటివి జరగవు అన్న భరోసా ప్రజలకు ఇవ్వాలి. అలాగే వైయస్‌ఆర్‌సీపీకి ఓటు వేసిన వారికి కూడా భరోసా ఇవ్వాలి. ఎందుకంటే, వైయస్సార్‌సీపీకి చెందిన వారు కూడా కొందరు ఓటు వేయడం వల్లనే ఆయన ఇవాళ ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు.

అందుకే ఇవన్నీ..:
మొట్టమొదటగా చంద్రబాబుగారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. పోలీసులు వారి విధులు సక్రమంగా కొనసాగించేలా అడుగులు వేయాలి. ఇవన్నీ జరిగేలా, ఒత్తిడి తీసుకురావడం కోసమే, ఈ కార్యక్రమాలన్నీ చేయబోతున్నాం.

BUY / SELL
CAPITAL
AMARAVATI LPS
PLOTS
9440662699

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

## BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS - 9440662699


## ఇసుకపై కీలక చర్చ...



అమరావతి: సోమవారం ఏపీ అసెంబ్లీ సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు రోజులపాటు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ముఖ్యమంత్రి వారికి దిశానిర్దేశం చేశారు. అలాగే ఎన్డీయేలోని ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవ్వరూ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని చెప్పారు.

వైసీపీ హయాంలో ఇష్టారీతిగా ఇసుక రీచ్‌లు కట్టబెట్టారని, ఇష్టం వచ్చినట్లు రవాణా చేసి సొమ్ము చేసుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి ఏ ఎమ్మెల్యే, మంత్రి కూడా ఇసుక విషయంలో కలగజేసుకోవద్దని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు ఇసుక విషయంలో ప్రజా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇసుక రవాణ, లోడింగ్ ధరలు కొంత మేర ఇబ్బందిగా ఉన్నాయని ముఖ్యమంత్రికి గోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు తెలిపారు. పక్క జిల్లాల నుంచి తెచ్చుకోవాలంటే ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్లల్లో ఉన్న ఇసుక మాత్రమే సరఫరా చేస్తున్నామని, రీచ్‌ల నుంచి తెచ్చుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని చంద్రబాబు వారికి తెలిపారు.

అలాగే పంట వేసిన నెల రోజుల్లో నష్టం వాటిల్లితే తక్కువ మొత్తంలో పరిహారం ఇస్తున్నట్లు చంద్రాబాబుకి జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ వర్తించేలా చూసి వారిని కష్టకాలంలో ఆదుకోవాలని కోరారు. తాజాగా బంగాళాఖాతంలో అల్పపీడనంతో మూడ్రోజులపాటు కురిసిన వర్షాలకు పంటలు నీట మునిగాయని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే చేసిన సూచనలను పరిశీలించి రైతులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఢిల్లీ నుంచి ఎక్కువగా నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నామని, అది ఫలిస్తే కొంత మేర ఇబ్బందులు పరిష్కరించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ శాసన సభా పక్ష సమావేశంలో వెల్లడించారు.

RAJADHANIVARTALU.COM




Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan